నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130
వాక్యపు వెలుగు

## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### క్షమించటం ఎలా (How to forgive)

**మూలవాక్యము: మత్తయి 6:14,15**

మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.

**ముందుమాట:** R.R.k.**ఆచార్య మూర్తిగారు నాకు తండ్రి సమానులు. ఆయన నాతో చెప్పిన ఒక మాట. ఎవరైనా నీకు కీడు చేస్తే మరచిపో నీవు ఎవరికైన మేలు చేసిన అది మరచిపో. అయ్యగారు చెప్పినప్పుడు ఆ మాటల ఆంతర్యం నాకు తెలియరాలేదు. క్రమేపి ఆ సత్యాన్ని నేర్చుకొని జీవితములో ప్రయోగించి సంతోషముగా ఉన్నాను.**

**1. ప్రార్థన చేయుడి:**

**మత్త 5:44** నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీతండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.

**2. పావురముల వలె నిష్కపటులై యుండుడి:**

**రోమా 12:9** మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను.చెడ్డదాని నసహ్యించుకొని మంచిదానిని హత్తుకొని యుండుడి.

**3. హింసించు వారిని శపింపవద్దు:**

**రోమా 12:14** మిమ్మును హింసించువారిని దీవించుడి; దీవించుడి గాని శపింపవద్దు.

**4. కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు:**

**రోమా 12:17-19** కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు; మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటినిగూర్చి ఆలోచన కలిగి యుండుడి. శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి- పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది.

**5.నీ శత్రువు పడినప్పుడు సంతోషింపకుము:**

**సామె 24:17** నీ శత్రువు పడినప్పుడు సంతోషింపకుము. వాడు తొట్రిల్లినప్పుడు నీవు మనస్సున నుల్లసింపకుము.

**6.మిమ్మల్ని అందరు ఏలాగున పరామర్శించాలని కోరుకుంటారో ఆలాగున మీరే వారిని పరామర్శించండి**

**లూకా 6:31** మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి.

**7.మునుపటి వాటిని తలంచుకొనకుడి:** (past is past. Start a new begining )

**సామె17:9** ప్రేమను వృద్ధిచేయగోరువాడు తప్పితములు దాచిపెట్టును. జరిగిన సంగతి మాటిమాటికి ఎత్తువాడు మిత్రభేదము చేయును.

**ఫిలిప్పు 3:13** సహోదరులారా, నేనిదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు.

**యెష 43:18** మునుపటివాటిని జ్ఞాపకము చేసికొనకుడి పూర్వకాలపు సంగతులను తలంచుకొనకుడి.

**8. క్రీస్తుకు క్షమించే మనస్సు కనుక మనము ఆ మనస్సును కలిగియుండాలి.** ఫిలిప్పీ 2:14,15
మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులను నిష్కళంకులును. అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు సణుగులును సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి.

**కీర్తన 86:5** – ప్రభువా, నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సుగలవాడవు. నీకు మొఱ్ఱపెట్టువారందరి యెడల కృపాతిశయము గలవాడవు.

**ఎఫెసీ : 4:32** – ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

**ఎన్ని మారులు క్షమించాలి : మత్తయి 18:21,22** – ఆ సమయమున పేతురు ఆయనయొద్దకు వచ్చి– ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా? అని అడిగెను. అందుకు యేసు అతనితో ఇట్లనెను– ఏడుమారుల మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ళ మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను.

**ఎందుకు క్షమించాలి:**

**1.క్షమించబడుటకై మీరు క్షమించుడి: లూకా 6:38**
క్షమించుడి అప్పుడు మీరు క్షమింపబడుదురు.......

**2.మారుమనస్సు పొందినయెడల క్షమించుము: లూకా 17:3**
మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీ సహోదరుడు తప్పిదము చేసినయెడల అతని గద్దించుము; అతడు మారుమనస్సు పొందిన యెడల అతని క్షమించుము.

**3.శిక్షింపక ఆదరించుట మంచిది: 2కొరి 2:7**
గనుక మీరిక వానిని శిక్షింపక క్షమించి ఆదరించుట మంచిది.........

**4.సహించటం నేర్చుకోవటానికి క్షమించుడి: కొలస్సీ 3:13**
ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకని నొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి.

**5.క్షమించలేదంటే ప్రేమ లేదు– ద్వేషముంది: 1యోహాను 3:15**
తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు.

**6.కయీను వంటివాడు కాకుండునట్లు క్షమించాలి: 1యోహాను 3:12**
మనము కయీను వంటి వారమై యుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను; వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతి గలవియునై యుండెను గనుకనే గదా?

**7.దేవుని సంబంధి కావటానికి క్షమించాలి: 1 యోహాను 3:10**
దీనినిబట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును, నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు.

**8.సహోదరుని ద్వేషించుట, దేవున్ని ద్వేషించటమే : 1యోహాను 4:20,21**
ఏవడైనను– నేను దేవుని ప్రేమించుచున్నాని చెప్పి, తన సహోదరుని ద్వేషించినయెడల ఆతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు.

**9.పరలోకతండ్రికి కుమారులగునట్లుగా శత్రువులను సైతము ప్రేమించాలి : మత్తయి 5:44**

**నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీశత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.**

**10.సహోదరులపైన కోపపడడం నరహత్య: మత్తయి 5: 21,22**

నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా– తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును; ద్రోహి అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును.

**ముగింపు:**

**జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము: హెబ్రీ 10:31**

ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన వానిని ఎరుగుదుము గదా. జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము.

నేను మిమ్మును ఎరుగుదును, దేవుని ప్రేమ మీలో లేదు: **యోహాను 5:42**

**ఇలాంటి ఒక అపాయకరమైన స్థితిలోకి మనం వెళ్లకూడదు. అందుకే పరలోకప్రార్థనలో ఆ అంశాన్ని దేవుడు మనకు నేర్పించారు. " మా యెడల అపరాధములను చేసిన వారిని మేము మన్నించినట్లు, మా అపరాధములను మన్నించుము". అని ప్రార్థన చేస్తున్నాం. మనం మన్నించకపోతే మన అపరాధములకు మన్నింపులేదు.**

**క్షమించటం నేర్చుకుందాం.మన కోపము దేవుని నీతిని నెరవేర్చదు.మన కోపం సూర్యుడు అస్తమించక మునుపే వెళ్లిపోవాలి. అలాంటి కృప మనకందరికి పరిశుద్ధాత్ముడు దయచేయును గాక!**

**ఆమేన్. ఆమేన్. ఆమేన్**